సాక్షి
అనంతపురం
గురువారం ı 2 ı మే ı 2024



చీనీ టన్ను రూ.36 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.36 వేలు పలికాయి.



యువ ఓటర్లే కీలకం

సార్వత్రిక ఎన్నికల్లో యువ ఓటర్లు కీలక భూమిక పోషించనున్నారు. అభ్యర్థుల విజయావకాశాలను నిర్దేశించనున్నారు. 8లో

గరిష్ఠం/కనిష్ఠం
44.5°/23.8°

జిల్లా అంతటా బుధవారం వేసవితాపం తీవ్ర స్థాయిలో నెలకొంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోత, వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంది. నైరుతి దిశగా గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వడగాల్పులు వీచాయి.

న్యూస్‌రీల్

వడదెబ్బతో వ్యక్తి మృతి



యల్లనూరు: మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన జయప్రసాద్ (40) వడ దెబ్బ బారిన పడి మృతి చెందాడు. ఎస్‌ఐ గిరి బాబు తెలిపిన మేరకు..జయప్రసాద్ టైలరింగ్, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మంగళవారం గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ పొలంలో క్రిమి సంహారక మందు పిచికారీ చేసేందుకు వెళ్లిన జయ ప్రసాద్.. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. భోజనం తిన్న కొంత సేపటికే వాంతులు చేసుకుంటూ అపస్మారక స్థితిలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే తాడిపత్రి ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జిల్లాకు అదనంగా 1,523 ఈవీఎంలు



అనంతపురం అర్బన్: జిల్లాకు అదనంగా 1,523 ఈవీఎంలు బుధవారం చేరాయి. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 21 మంది అభ్యర్థులు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 18 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. దీంతో అదనపు ఈవీఎంలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో వైఎస్సార్ జిల్లా నుంచి 470 ఈవీఎంలు, శ్రీ సత్యసాయి జిల్లా నుంచి 1,053 ఈవీఎంలను ఎన్నికల కమిషన్ పంపింది. వీటి ఫస్ట్ లెవల్ పరిశీలన ప్రక్రియను గురువారం స్థానిక పాత ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ఈవీఎంలు భద్రపరిచిన గోదాము వద్ద నిర్వహించనున్నారు.

70 శాతం పింఛన్ల పంపిణీ

అనంతపురం క్రైం: జిల్లా వ్యాప్తగా సామాజిక పింఛన్ల పంపిణీ 70 శాతం పూర్తి చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పింఛన్‌దారుల ఖాతాల్లోకి మొదటి రోజే దాదాపు నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 2,88,334 మందికి రూ.86.332 కోట్ల పింఛన్ మొత్తం విడుదలైందన్నారు. ఇందులో ఆధార్ అనుసంధానమైన 2,02,716 మంది పింఛన్‌దారుల ఖాతాల్లోకి రూ.60.815 కోట్లు జమ చేస్తామన్నారు. ఇప్పటికే 85,618 మంది ఇళ్ల వద్దకు వెళ్లి రూ. 25.517 కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎవరూ పింఛన్ కోసం సచివాలయాల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని సూచించారు.

ఎన్నికల బడ్జెట్ విడుదల



అనంతపురం అర్బన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా విడుదల చేస్తోంది. ఇప్పటికే మొదటి విడతలో రూ.9.75 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.. రెండో విడతగా బుధవారం రూ.11.90 కోట్లు అందించింది. రెండు విడతల్లో రూ.21.65 కోట్లు విడుదల చేసినట్లయింది.

జయరాం..రాం!

గుంతకల్లులోని 18వ వార్డులో బుధవారం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎదుటే టీడీపీలోని తలారి మస్తానప్ప వర్గం, మధు, శివల వర్గం మాటల యుద్ధానికి దిగారు. గుమ్మనూరు నచ్చజెప్పినా వినలేదు. దీంతో విసిగిపోయిన జయరాం.. ''మీకు చేతులు జోడించి మొక్కి చెబుతున్నా.. పార్టీని భ్రష్టు పట్టించకండి..'' అని నిట్టూరుస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదొక్కటే కాదు.. ఇప్పటివరకూ గుమ్మనూరు ప్రచారం నిర్వహించిన ప్రతి చోటా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నో ఆశలు పెట్టుకుని, ఏదేదో అనుకుని గుంతకల్లు బరిలో దిగితే ఇంకేదో జరుగుతుండడంతో 'గుమ్మనూరు' ఉక్కిరిబిక్కిరవుతున్నారు.



చేసేది లేక 'గుమ్ము'నైపోతున్నాడు

- ఏటికి ఎదురీదుతున్న టీడీపీ గుంతకల్లు అభ్యర్థి గుమ్మనూరు జయరాం
- పతాకస్థాయికి తెలుగు తమ్ముళ్ల కుమ్ములాటలు
- నర్దిచెబుతున్నా దారికి రాని వైనం
- మరోవైపు బీజేపీ, జనసేన నాయకులతో తలనొప్పి

గుంతకల్లు: 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే... జేబులు ఖాళీ ఆయెనే'' అదేదో సినిమాలోని ఈ పాట టీడీపీ గుంతకల్లు అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు సరిగ్గా సరిపోతోంది. డబ్బుతో ఎన్నికలు గట్టెక్కవచ్చు అనుకున్న ఆయన అంచనాలు తలకిందులవుతున్నాయి. తెలుగు తమ్ముళ్ల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు జయరామ్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. అసలే ఆరాచకవాదిగా ముద్ర పడిన జయరామ్ పట్ల ఇప్పటికే గుంతకల్లు ప్రజల్లో సదభిప్రాయం లేదు. ఈ క్రమంలోనే సొంత పార్టీ కేడర్ కూడా కలిసి రాకపోవడంతో ఆయన ఏటికి ఎదురీదుతున్నారు.



18వ వార్డులో గొడవ పడుతున్న టీడీపీ కార్యకర్తలకు సర్దిచెబుతున్న జయరాం

పుండుపై కారం..

గుంతకల్లు నియోజకవర్గంలో చాలా చోట్ల టీడీపీ నాయకుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నా ఇప్పటి వరకూ బయటపడలేదు. అయితే, ప్రచారం నిమిత్తం గుమ్మనూరు ఆయా ప్రాంతాల్లో పర్యటించిన సమయాల్లో తెలుగు తమ్ముళ్లు ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శిస్తూ రచ్చకెక్కుతున్నారు.

- టీడీపీ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ భర్త, ప్రస్తుతం గుంతకల్లు పదో వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ ఐదేళ్లుగా పార్టీకి దూరంగా ఉన్నాడు. దీంతో ఆ వార్డు బాధ్యతలను రాయల్ వెంకటేష్‌కు పార్టీ అధిష్టానం అప్పగించింది. ఇటీవల వెంకటేష్ ఆహ్వానం మేరకు గుమ్మనూరు జయరాం 10వ వార్డుకు రాగా, దీన్ని జీర్ణించుకోలేని చంద్రశేఖర్.. గుమ్మనూరు ఎదుటే వెంకటేష్‌తో గొడవకు దిగారు. ఈ క్రమంలోనే చంద్రశేఖర్ వర్గానికి చెందిన పలువురు వెంకటేష్‌పై దాడికి దిగారు. తమ కులానికి చెందిన వ్యక్తిపై దాడి జరగడంతో బలిజ సంఘం నాయకులు ఓర్చుకోలేకపోతున్నారు. చంద్రశేఖర్‌తో బేషరుతుగా క్షమాపణలు చెప్పించాలంటూ ఇప్పటికే గుమ్మనూరు సోదరుల వద్దకు పంచాయితీకి వెళ్లినా ఏ మాత్రం స్పందన లేకపోవడంతో గుమ్మనూరు తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు.
- 10 రోజుల కిత్రం జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఏబీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. ఈ సమావేశంలో తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని కొందరు బహిరంగంగా విమర్శించారు. మాజీ కౌన్సిలర్లు ఆమ్లేట్ మస్తాన్‌యాదవ్, కేశప్ప మధ్య వాగ్వాదం చేటు చేసుకొని, బూతులు తిట్టుకున్నారు.
- కథలగేరిలోని మాజీ కౌన్సిలర్ ఆమ్లేట్ మస్తాన్ యాదవ్, మరో మాజీ కౌన్సిలర్ కథల మారెప్ప, కుమారుడు మహేష్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం గుమ్మనూరు నిర్వహించిన ప్రచారంలో తారస్థాయికి చేరాయి. మస్తాన్‌యాదవ్‌ను వార్డులో తిరగనీయనంటూ గుమ్మనూరు ఎదుటే మహేష్ హెచ్చరికలు జారీ చేశాడు.

జనసేన, బీజేపీ నాయకులూ గరంగరం..

కూటమిలో భాగస్వామ్య పార్టీలైన జనసేన, బీజేపీల నుంచి కూడా గుమ్మనూరుకు వ్యతిరేకతే ఎదురవుతోంది. ఇటీవల జనసేన నాయకుడు పూలరమణ తన నివాసంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా, జయరాంతోపాటు టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ జన సైనికులు ఆవేశం తగ్గించుకుని మాట్లాడాలని అనడంతో ఒక్కసారిగా ఆ పార్టీ కార్యకర్తలు భగ్గుమన్నారు. ఇంకోసారి ఇలా మాట్లాడితే ఊరుకునేది లేదని గుమ్మనూరు ఎదుటే హిమబిందును హెచ్చరించారు.

- బీజేపీలో నాయకుల మధ్య వర్గ పోరు కూడా గుమ్మనూరుకు మైనస్‌లా మారింది. బీజేపీ నాయకులు మంజుల వెంకటేష్, కొలిమి రామాంజనేయులు మధ్య చాలా కాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇలా.. గుంతకల్లు నియోజకవర్గంలోని ప్రతి వార్డులో, గ్రామాల్లో వ్యతిరేకతకు తోడు బీజేపీ, జనసేనల నుంచి కూడా చిక్కుముళ్లు ఎదురవుతుండడంతో గుమ్మనూరు జయరామ్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లు తెలుస్తోంది.

టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ఓవరాక్షన్

- హత్యాయత్నం కేసులో నిందితుడికి మద్దతుగా పోలీసుస్టేషన్ ఎదుట హల్‌చల్

అనంతపురం: ప్రశాంతంగా ఉండే అనంతపురం నగరంలో నేర రాజకీయాలకు తెరలేపడమే కాకుండా హత్యాయత్నం కేసులో నిందితుడికి వత్తాసు పలుకుతూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఓవరాక్షన్ చేశారు. నగరంలోని రామకృష్ణ కాలనీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు గుజ్జల నగేష్ కళ్లలో కారం కొట్టి హత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. ఇందులో 11 మంది నిందితులు కాగా, వీరిలో జయరాం నాయుడు ఒకరు. ఇటీవలే టీడీపీ తీర్థం పుచ్చుకున్న జయరాం నాయుడు వైఎస్సార్‌సీపీలో బలమైన నాయకుడు నగేష్‌ను తుద ముట్టించాలనే ఉద్దేశంతో హత్యకు యత్నించారు. తీవ్రగాయాలైన నగేష్ ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు 11 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఇందులో ప్రధాన నిందితుడైన జయరాం నాయుడుతో పాటు నారాయణ స్వామి (అలియాస్ పులి), మహేష్, నాని అలియాస్ రాహుల్, బాలకృష్ణ, రామశివ, మండల ప్రసాద్‌ను అరెస్టు చేశారు. అయితే, జయరాం నాయుడిని అరెస్ట్ చేయడం అక్రమం అంటూ టీడీపీ నాయకులు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ నేతృత్వంలో హల్‌చల్ చేశారు. ఓ హత్యాయత్నం కేసులో నిందితుడికి మద్దతుగా ఏకంగా టీడీపీ అభ్యర్థి ధర్నాకు దిగడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

'బాబు మేనిఫెస్టో బూటకం'

గుంతకల్లు: చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ఓ బూటకమని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయకిరణ్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 2014 ఎన్నికల్లో గెలిచాక బీసీలను అణిచివేసిన చంద్రబాబు, తాజాగా బీసీల ఓట్లు రాబట్టుకునేందుకు బూటకపు హామీలతో ముందుకు వస్తున్నారన్నారు. ఇంటికో ఉద్యోగం, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ, బీసీలకు ప్రత్యేక బడ్జెట్, నిరుద్యోగ భృతి, వడ్డెర, మేదర, బెస్త, వాల్మీకులు, రజకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామన్న బాబు హామీల్లో ఏ ఒక్కటీ నెరవేరలేదని గుర్తు చేశారు. మేనిఫెస్టోను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పవిత్ర గ్రంథంగా భావించి, పథకాలను తూచా తప్పకుండా అమలు చేశారన్నారు. మంచి చేసిన నాయకుడికే మద్దతు ఇవ్వాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్

అనంతపురం అర్బన్: ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్,అజయ్ నాథ్ ఝుతో కలసి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. దీని ద్వారా ఏ ఈవీఎం ఏ పోలింగ్ స్టేషన్‌కు కేటాయించామనేది తెలుస్తుందన్నారు. ఈ ప్రక్రియ కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసిందన్నారు. ఈఎంఎస్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ర్యాండమైజేషన్ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఈవీఎం మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, వెన్నెల శ్రీను, రాంభూపాల్‌రెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తహసీల్దారు శివరామిరెడ్డి, అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎన్నికల పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్ నాథ్ ఝుతో కలిసి ఈవీఎంల ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

బొమ్మనహాళ్: ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కోనాపురం, కాలువపల్లి, వెంకటాద్రిపల్లి గ్రామాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గొడవలు పడరాదని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ శివల, ఇన్‌చార్జ్ తహసీల్దార్ హుస్సేన్ పీరా, ఎంపీడీఓ సుబ్బరాజు, ఏఓ పృథ్వీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఆత్మకూరు: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని తోపుదుర్తి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎల్‌ఓలకు ఓటర్లందరూ తెలిసి ఉండాలన్నారు. ఓటర్లకు స్లిప్పులు అందించాలన్నారు. ఇబ్బందులు వస్తే తహసీల్దార్, రిటర్నింగ్ అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, రిటర్నింగ్ అధికారి వసంతబాబు, డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకూడదు

రాప్తాడు: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం రాప్తాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 136, 137, 138, 139, 140, 141 పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోలింగ్ రోజున ఓటు వేయడం అత్యంత కీలకమన్నారు. అందరూ ఓటు వేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, లైట్లు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి వసంతబాబు, తహసీల్దార్ సీతారామ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

9 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు బాబూ?

- అధికారం కోసమే తప్పుడు హామీలు
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా

అనంతపురం కార్పొరేషన్: మేనిఫెస్టో పేరిట టీడీపీ ప్రకటించిన సంక్షేమ పథకాల అమలుకు రూ.9 లక్షల కోట్లు కావాల్సి ఉంటుందని, అంత డబ్బు చంద్రబాబు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే చంద్రబాబు అలివి గాని హామీలతో మేనిఫెస్టో విడుదల చేశారని దుయ్యబట్టారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలు ముందుచూపుతో వ్యవహరించి సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. టీడీపీ మేనిఫెస్టో అమలుపై బీజేపీకే నమ్మకం లేదన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో ప్రకటించే ముందు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వేదికపై నుంచి కిందికి వచ్చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పెద్దలు సైతం తమ పార్టీ గుర్తు ఉంచాల్సిన పనిలేదని చెప్పిన విషయాన్ని పైలా గుర్తు చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు 600 హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోనే మాయం చేశారన్నారు. డ్వాక్రా, రైతు రుణాలు మాఫీ చేస్తామని మహిళలు, రైతులను మోసం చేశారన్నారు. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన హామీలకు ఐదేళ్లలో రూ.9 లక్షల కోట్ల వరకూ ఖర్చవుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా ఐదేళ్లలో రూ.2.40 లక్షల కోట్లు లబ్ధిదారులకు అందిస్తే రాష్ట్రం అప్పులపాలవుతోందని, మరో శ్రీలంక అవుతుందని టీడీపీ దుష్ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ హామీలను అమలు చేస్తే అప్పుడు రాష్ట్రం అప్పులపాలు కాదా? అని ప్రశ్నించారు. కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు బాబు అమలుకు సాధ్యం కాని హామీలు గుప్పించారని విమర్శించారు. మేధావులు, యువత, ప్రజలందరూ ఆలోచించి ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రాజారాం, నాయకులు రామాంజుల రెడ్డి, ఓబులేసు, పురుషోత్తం రెడ్డి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్

రైతులను ముంచిన బాబు

- ఉమ్మడి జిల్లా రైతులకు చంద్రబాబు 'అప్పు' రూ.5 వేల కోట్లు!
- 2014–19 మధ్య ఇన్‌పుట్, ఇన్సూరెన్స్, రుణమాఫీ పెండింగ్
- 'సుఖీభవ' అంటూ చివర్లో చిల్లరతో మోసపుచ్చిన వైనం
- అందుకే 'నిన్ను నమ్మం బాబు' అంటున్న రైతాంగం

జిల్లా రైతులకు చంద్రబాబు ఎగ్గొట్టిన పరిహారం ఇలా...

ఇన్‌పుట్‌సబ్సిడీ	ఇన్సూరెన్స్	రుణమాఫీ	ఇతరత్రా	మొత్తం
రూ2,460 కోట్లు	రూ. 1,200 కోట్లు	రూ.1,225 కోట్లు	రూ.115 కోట్లు	రూ.5 వేల కోట్లు

అనంతపురం అగ్రికల్చర్: టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు రూ.5 వేల కోట్లకు పైగా అప్పు ఉన్నారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రిగా పాలించిన చంద్రబాబు.. రైతులకు ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, రుణమాఫీ, రైతు ఆత్మహత్యల పరిహారంతో పాటు మరికొన్ని పథకాల కింద సొమ్ము ఎగ్గొట్టారు. 2019 ఎన్నికల చివర్లో 'అన్నదాత సుఖీభవ' అంటూ ఒక్కో రైతుకు రూ.1,000 చొప్పున రూ.50 కోట్లు చిల్లరమొత్తం విడుదల చేసి పండుగ చేసుకోండంటూ దగా చేశారు. 14 సంవత్సరాలు సీఎంగా పనిచేసిన బాబు ఏనాడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. నేడు మళ్లీ ఎన్నికలు రావడంతో పచ్చమీడియా మాటున తన మార్కు జిమ్మిక్కులతో రైతులను మోసపుచ్చే యత్నాలు చేస్తున్న విషయాన్ని రైతులు గమనిస్తున్నారు.

రుణమాఫీ కష్టాలు అన్నీఇన్నీ కావు..

2014 ఎన్నికల సమయంలో రైతులు బ్యాంకు మెట్లెక్కే అవసరం లేకుండా అన్ని రకాల రుణాలు మాఫీ చేస్తానంటూ పలుమార్లు గొప్పగా చెప్పిన చంద్రబాబు అధికారంలోకి రాగానే మాట మార్చేశారు. ఆయన అధికారంలోకి వచ్చే నాటికి 10.24 లక్షల ఖాతాల కింద రూ.6,817 కోట్ల రుణం ఉంది. హామీ మేరకు మొత్తం మాఫీ చేయాల్సివుంది. అయితే, కోటయ్య కమిటీ, కుటుంబరావు కమిషన్, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, కుటుంబ సభ్యుల పరిమితి, పంట రుణాలు వేరు, బంగారు రుణాలు వేరు అనడం, కుటుంబానికి రూ.లక్షన్నర అంటూ... రకరకాల నిబంధనలు, షరతులు పెట్టి ఏడాదిన్నర పాటు కాలయాపన చేయడంతో బ్యాంకుల్లో రైతుల అప్పు రెట్టింపైంది. అసలు, వడ్డీ కట్టలేక బంగారు నగలు విడిపించుకోలేక చాలా మంది అలాగే వదిలేయడంతో తీవ్రంగా నష్టపోయారు. ఏడాదిన్నర తర్వాత రూ.2,744 కోట్లు మాఫీ చేస్తానంటూ ప్రకటించారు. అదైనా చేశారా అంటే లేదు. విడతల వారీ అంటూ వన్‌టైం సెటిల్‌మెంట్‌తో పాటు మూడు విడతల్లో కొంత మొత్తం మాఫీ చేశారు. చివరి ఏడాది నాలుగు,ఐదు విడతలు ఇస్తానని.. నమ్మించి గొంతుకోశారు. ఇలా ఐదేళ్ల కాలంలో రైతులను రాచి రంపాన పెట్టి కొంత మేర రుణం మాఫీ చేశారు. నాలుగు, ఐదు విడతల కింద రూ.1,225 కోట్లు చెల్లించలేక మోసపుచ్చారు. మాఫీ చేసిన మొత్తం చాలా మంది రైతులకు వడ్డీకి కూడా చాలకపోవడంతో అష్టకష్టాలు పడి బ్యాంకు లకు చెల్లించారు. ఐదేళ్ల పాటు రుణమాఫీ కోసం పడిన అవస్థలు తలచుకుంటే భయమేస్తుందని ఇప్పటికీ రైతులు గుర్తు చేసుకుంటున్నారు.



రుణమాఫీకి నోచుకోకపోవడంతో అర్జీలు ఇచ్చేందుకు 2017 డిసెంబర్‌లో అనంతపురం మార్కెట్‌యార్డుకు తరలివచ్చిన రైతులు (ఫైల్)

ఇన్‌పుట్ ఇవ్వకుండా మోసం..

అస్తవ్యస్త రుణమాఫీ కారణంగా 2014, 2015లో పంట రుణాల రెన్యువల్స్ పూర్తిగా మందగించింది. దీంతో ఆయా సీజన్లలో పంట నష్టానికి రావాల్సిన ఇన్‌పుట్‌సబ్సిడీ, ఇన్సూరెన్స్ నష్టపోయారు. అలాగే 2013 పంట నష్టానికి రూ.643 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తానన్న హామీ నెరవేర్చలేకపోయారు. 2014, 2016లో మంజూరు చేసిన ఇన్‌పుట్‌సబ్సిడీ కింద రూ.100 కోట్లు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారు.2015లో పంట దారుణంగా దెబ్బతిన్నా... రాష్ట్రంలో ఏడు జిల్లాలకు ఇస్తే 'అనంత'కు మొండి చేయి చూపించారు. అదే ఏడాది వరుస తుఫాన్ల వల్ల వేరుశనగ పొలాల్లోనే కుళ్లిపోగా రూ.25 కోట్ల ఇన్‌పుట్ ఇవ్వకుండా మరిపించేశారు. రాజకీయ కోణంలో ఇన్‌పుట్ జాబితాలు తప్పులతడక కావడంతో 2016లో 1.15 లక్షల మంది రైతుల నుంచి అర్జీలు స్వీకరించి రూ.143 కోట్లు ఇస్తామన్నా.. చివరకు చేతులెత్తేశారు. ఇక 2018లో 45 శాతం లోటు వర్షపాతం నమోదు కావడంతో ఖరీఫ్, రబీ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్‌లో 63 మండలాలు, రబీలో 32 మండలాలను కరువు జాబితాలో చేర్చిన చంద్రబాబు ప్రభుత్వం ఖరీఫ్‌లో రూ.967 కోట్లు, రబీలో రూ.100 కోట్లు ఇన్‌పుట్ ఇస్తామని చెప్పినా ఇవ్వకుండా మోసం చేసిది. ఇవి కాకుండా మధ్య మధ్యలో అకాల వర్షాలు,అధిక వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలకు కూడా రూ.10 కోట్ల వరకు పరిహారం రావాల్సివుంది. ఇలా... కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ కిందనే రూ.2,460 కోట్లకు పైగా పరిహారం ఎగ్గొట్టారు.

చిల్లర వేసి పండుగ చేసుకోండంటూ హేళన..

2017 రబీ, 2018 ఖరీఫ్, రబీ కింద వాతావరణ బీమా, ఫసల్‌బీమా కింద చంద్రబాబు పరిహారం ఇవ్వలేదు. 6 లక్షలకు మందికి పైగా రైతులు తమ వాటా కింద ఏటా రూ.100 కోట్లు వరకు ప్రీమియం చెల్లించి నష్టపోయారు. మూడు సీజన్ల కింద జరిగిన పంట నష్టం అంచనాలు పరిగణనలోకి తీసుకుంటే పంటల బీమా కింద రూ.1,200 కోట్లకు పైగా కోల్పోయారు. రుణమాఫీ జాప్యంతో 2014, 2015లో రెన్యువల్స్, ప్రీమియం చెల్లించని కారణంగా అటు ఇన్‌పుట్‌తో పాటు ఇటు బీమా కింద పరిహారం నష్టపోయారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వలేదు. ఇలా... చెప్పుకుంటూ పోతే చంద్రబాబు ప్రభుత్వంలో అడుగడుగునా రైతులు పడిన అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇవన్నీ మరిపించే యత్నంగా 2019 ఎన్నికల చివర్లో అన్నదాత సుఖీభవ అంటూ ఒక్కో రైతు కుటుంబం ఖాతాలో కేవలం రూ.1,000 చొప్పున రూ.50 కోట్లు వేసి పండుగ చేసుకోండంటూ హేళన చేసేలా వ్యవహరించడంతో ఎన్నికల ఫలితాల్లో చంద్రబాబుకు దిమ్మదిరిగేలా గట్టిగా గుణపాఠం చెప్పారు.

క్లుప్తంగా

డీఎడ్ 4వ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించండి

పుట్టపర్తి: జూన్‌లో జరిగే డీఎడ్ 4వ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఈ నెల 8, 9వ తేదీల్లోపు ఫీజు చెల్లించాలని బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవిసాగర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 15,16వ తేదీలలో అపరాధ రుసుంతో ఫీజు చెల్లించవచ్చునన్నారు.

నగదు సీజ్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ధర్మవరం అర్బన్: ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు సీజ్ చేశారు. వివరాలు... ధర్మవరంలోని ఎర్రగుంట వై జంక్షన్ వద్ద బుధవారం ఉదయం వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన బొలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయడంతో అందులో ప్రయాణిస్తున్న అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం కుమ్మెత గ్రామానికి చెందిన గుంతల పుల్లయ్య, నరసాపురం గ్రామానికి చెందిన శింగనమల రమేష్ వద్ద రూ.1,40,150 నగదును గుర్తించారు. వీటికి ఎలాంటి ఆధారాలను వారు చూపకపోడంతో పోలీసులు సీజ్ చేసి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.

మద్యం అక్రమ రవాణాపై గట్టి నిఘా

అనంతపురం సెంట్రల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి అక్రమ మద్యం దిగుమతి కాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకూ 25 మందిని అరెస్ట్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి రూ. లక్ష విలువ చేసే 136 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశామన్నారు. ఉరవకొండలో 6, కళ్యాణదుర్గంలో 5, రాయదుర్గంలో 2, అనంతపురంలో 2, తాడిపత్రిలో 4, రాప్తాడులో 2, గుంతకల్లులో 3, శింగనమలలో ఒక కేసు నమోదైనట్లు వివరించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా బల్క్ సేల్స్‌ను గుర్తించి, ఆరు కేసులు నమోదు చేశామన్నారు. ఇందుకు కారకులైన ఇద్దరు సూపర్‌వైజర్లు, మరో ఇద్దరు సేల్స్‌మెన్స్, ఓ వాచ్‌మెన్‌ని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. అలాగే వ్యాపార లావాదేవీల్లో నగదు తేడాలు గుర్తించి రూ. 76,340లు రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేశామన్నారు.

డిగ్రీ పట్టా ఆకాంక్ష నెరవేరేలా..

- త్వరలో మెగా సప్లిమెంటరీ పరీక్షలు
- వార్షిక, సెమిస్టర్ విధానాల్లో నిర్వహణ
- వారం రోజుల్లో నోటిఫికేషన్లు



ఎస్కేయూ ప్రధాన ద్వారం

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో అనివార్య కారణాలతో డిగ్రీ పూర్తి చేయలేనివారు, బ్యాక్‌లాగ్స్ (ఫెయిల్ అయిన వారు) ఉన్నవారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ ఫెయిల్ అయి పట్టా పొందలేని పరిస్థితుల్లో పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యే సదవకాశాన్ని కలిప్తున్నారు. 1994–95 విద్యా సంవత్సరం నుంచి 2020 విద్యా సంవత్సరం వరకు ఈ అవకాశం దక్కనుంది. ఎన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయి ఉన్నా.. వాటన్నింటినీ రాయడానికి వీలు కల్పించారు.

కమిటీ నిర్ణయం మేరకే..

డిగ్రీ సబ్జెక్టులు ఫెయిల్ అయి పట్టా దక్కని పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని, ఒక అవకాశం కల్పించాలని పలు దఫాలుగా విద్యార్థులు ఉన్నతాధికారులను విన్నవించారు. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలు, విధి విధానాలను నిర్ణయించేందుకు సీడీసీ డీన్ ప్రొఫెసర్ కే. రాంగోపాల్ , డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ, ఉరవకొండ, కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో కమిటీని ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి నియమించారు. 1994 నుంచి 2020 వరకు డిగ్రీలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మెగా సప్లిమెంటరీ అవకాశం కల్పించాలని ఇటీవల కమిటీ సిఫార్సు చేయగా.. ఎస్కేయూ వీసీ ఆమోదం తెలిపారు. నోటిఫికేషన్‌కు, పరీక్ష రాయడానికి తగిన సమయం ఇవ్వాలని, తొలుత ఇయర్లీ వైజ్ (వార్షిక పరీక్షలు), అనంతరం సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని మిటీ సూచించగా వీసీ అందుకు సమ్మతించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్లు మరో వారం రోజుల్లో ఇవ్వనున్నారు.

ఆ విద్యార్థులకూ అవకాశం..

2008 వరకూ అనంతపురం, కర్నూలు జిల్లా విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోనే డిగ్రీ అభ్యసించారు. రెండు జిల్లాల్లోని డిగ్రీ కళాశాలలు ఎస్కేయూ పరిధిలోనే ఉండేవి. అయితే, 2008లో కర్నూలు పీజీ కళాశాల రాయలసీమ యూనివర్సిటీగా ఆవిర్భవించడంతో ఆ జిల్లాలోని డిగ్రీ కళాశాలలు సదరు వర్సిటీ పర్యవేక్షణలోకి వెళ్లిపోయాయి. అయితే, తాజాగా ఎస్కేయూ ఉన్నతాధికారులు 1994 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ విద్యార్థులకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో 2008 వరకూ చదివిన కర్నూలు జిల్లా డిగ్రీ విద్యార్థులకు ఇక్కడే పరీక్షలు రాసే వీలు కల్పించారు.

వేల మందికి ఊరట..

1994–95 విద్యా సంవత్సరం నుంచి 2014–15 వరకు ఇయర్లీ బేస్డ్ (వార్షిక పరీక్షలు) విధానంలో పరీక్షలు జరిగాయి. 2015–16 నుంచి డిగ్రీలో సెమిస్టర్ విధానం అమల్లోకి తెచ్చారు. అప్పట్లో ఉన్న ఫలంగా సెమిస్టర్ విధానం తీసుకురావడంతో వేల మంది విద్యార్థులు సబ్జెక్టులు పూర్తి చేయలేక బ్యాక్‌లాగ్స్ పడ్డాయి. సెమిస్టర్ విధానానికి తగినంత సంసిద్ధత చేయకుండానే విద్యార్థులపై బలవంతంగా రుద్దారు. ఈ నేపథ్యంలో సెమిస్టర్ విధానంలో ఇబ్బడిముబ్బడిగా ఫెయిల్ అయ్యారు. ఈ క్రమంలోనే తమకు అవకాశం కల్పించాలని చాలామంది సెమిస్టర్ విధానంలో ఫెయిల్ అయిన విద్యార్థులు పలుసార్లు విన్నవించారు. దీంతోనే మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

వారం రోజుల్లో నోటిఫికేషన్లు



1994 –95 బ్యాచ్ నుంచి 2020 వరకు డిగ్రీలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అఖరు అవకాశం (లాస్ట్ ఛాన్స్) కలిప్తున్నాం. విద్యార్థుల డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం. 2008 వరకు ఉమ్మడి వర్సిటీ పరిధిలోని విద్యార్థులూ పరీక్షలు రాయవచ్చు. వారం రోజుల్లో నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశాం.

– ప్రొఫెసర్ కే. హుస్సేన్ రెడ్డి, వీసీ, ఎస్కేయూ

వాహనం ఢీకొని మహిళ మృతి

గార్లదిన్నె: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు... గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామానికి చెందిన అంజినమ్మ (53) బుధవారం ఉదయం ఉపాధి పనులకు వెళుతుండగా గ్రామ శివారులో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన వాహనం ఢీకొంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబసభ్యులు వెంటనే పామిడిలోని సీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక ఆమె మృతి చెందింది. ఆమెకు భర్త ఓబులేసు, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ట్యాంకర్ బోల్తా పడి మరో యువకుడు...

నీళ్ల ట్యాంకర్ బోల్తాపడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన రాముడు, ఆయన కుమారుడు సోమశేఖర్ (23) బుధవారం ఉదయం చీనీ చెట్లకు నీరందించేందుకు కేశవాపురం నుంచి ట్యాంకర్‌లో నీళ్లు బయలుదేరారు. కమలాపురం సమీపంలోకి చేరుకోగానే ట్యాంకర్ బోల్తాపడింది. ఘటనలో తండ్రీకొడుకులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆటోలో గార్లదిన్నెకు తరలించి అక్కడి నుంచి 108 అంబులెన్స్ ద్వారా అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉన్న సోమశేఖర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మార్కెట్ కమిటీల్లోనూ సామాజిక న్యాయం

- ఛైర్మన్ పోస్టుల్లో 50 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు కేటాయించిన సీఎం వైఎస్ జగన్
- డైరెక్టర్ల ఎంపికలోనూ ఇదే సూత్రం
- ఎమ్మెల్యేల ప్రాధాన్యతను పెంచుతూ నిర్ణయం



అనంతపురం మార్కెట్‌యార్డు

అనంతపురం అగ్రికల్చర్: నా ఎస్సీ... నా ఎస్టీ... నా బీసీ... నా మైనార్టీ... అంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలనూ అక్కున చేర్చుకుంటూ సుపరిపాలన సాగిస్తున్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా నామినేటెడ్ పదవుల నియామకాల్లో సామాజిక న్యాయాన్ని పాటించారు. ప్రధానంగా రైతులకు సేవలు మరింత విస్తృతం చేయాలనే ఆలోచనతో నియోజక వర్గానికి ఒక మార్కెట్‌యార్డు తప్పనిసరిగా చేస్తూ పునర్వ్యవస్థీకరణతో మార్కెట్ యార్డుల సంఖ్యను పెంచారు. పాలక వర్గ ఛైర్మన్, డైరెక్టర్ల నియామకాల్లో పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, మహిళలకు సముచిత స్థానం కల్పించారు. స్థానిక ఎమ్మెల్యేల ప్రాధాన్యతను పెంచుతూ ఆయా కమిటీలకు గౌరవాధ్యక్షులుగా ప్రకటించారు.

17కు చేరిన మార్కెట్ కమిటీలు, అందులో 9 మహిళలకే

ఉమ్మడి జిల్లా పరిధిలో గతంలో 13 వ్యవసాయ మార్కెట్‌యార్డులు ఉండగా వాటిని 17కు పెంచారు. నియోజక వర్గానికి ఒకటి తప్పనిసరి చేయడంతో కొత్తగా రాప్తాడు, శింగనమల, పుట్టపర్తి నియోజక వర్గాలతో పాటు గోరంట్లను కూడా చేర్చడంతో మార్కెట్‌యార్డుల సంఖ్య 17కు చేరాయి. ఇందులో గుంతకల్లు, కదిరి, పెనుకొండ నియోజక వర్గాల్లో రెండేసి చొప్పున ఉన్నాయి. జిల్లా యూనిట్‌గా తీసుకుని ఛైర్మన్, డైరెక్టర్ల ఎంపికలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 శాతం, అలాగే మహిళలకు 50 శాతం మేర కోటా తప్పనిసరి చేయడంతో 17 కమిటీలో 9 యార్డుల ఛైర్మన్ పోస్టులు మహిళామణులకే దక్కాయి. ఈ లెక్కన తనకల్లు, గోరంట్ల (ఎస్సీ–మహిళ), కళ్యాణదుర్గం, మడకశిర, ఉరవకొండ (బీసీ–మహిళ), ధర్మవరం, పెనుకొండ, రాయదుర్గం, పుట్టపర్తి (ఓసీ–మహిళ) కేటాయించారు. అనంతపురం (మైనార్టీ జనరల్), హిందూపురం, కదిరి (బీసీ), గుత్తి (ఎస్సీ జనరల్), గుంతకల్లు (ఓసీ జనరల్), శింగనమల (ఎస్టీ జనరల్), తాడిపత్రి, రాప్తాడు (ఓసీ జనరల్)కు కేటాయించారు.

జిల్లాలో వయసు వారీగా ఓటర్లు

వయసు	ఓటర్ల సంఖ్య
18-19	49,234
20-29	3,72,669
30-39	5,84,111
40-49	4,25,063
50-59	2,94,899
60-69	1,78,034
70-79	88,941
80-89	22,279
90-99	2,901
100-109	31
మొత్తం	20,18,162

యువ ఓటర్లే కీలకం

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల సమరం ఊపందుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకు పోతున్నారు. అయితే ఈ సారి ఎన్నికల్లో యువ ఓటర్లే కీలకం కానున్నారు. జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం 20,18,162 మంది ఓటర్లు ఉంటే వయసు 30 ఏళ్ల నుంచి 49 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లు 50 శాతంగా 10,09,174 మంది ఉన్నారు. ఇతర వయసు ఓటర్లు 10,08,988 మంది ఉన్నారు. తుది ఓటర్ల జాబితా విడుదల తర్వాత కూడా ఓటర్ల నమోదు కొనసాగుతోంది. దీంతో యువ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈసారి ఎన్నికలలో విజయావకాశాలను యువ, మధ్య వయస్సు ఓటర్లే నిర్ధేశించే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య
20.18 లక్షలు

మధ్య వయసున్న ఓటర్ల సంఖ్య
10.09 లక్షలు

ఇతర వయసు ఓటర్ల సంఖ్య
10.09 లక్షలు

నియోజకవర్గాల్లో వయస్సు వారీగా ఓటర్ల సంఖ్య

నియోజకవర్గం	18-19	20-29	30-39	40-49	50-59	60-69	70-79	80-89	90-99	100-109	మొత్తం
రాయదుర్గం	6,959	52,165	77,745	54,974	36,970	21,734	10,636	2,771	396	02	2,64,352
ఉరవకొండ	5,532	39,842	71,630	44,753	30,880	19,860	9,328	2,176	329	09	2,24,339
గుంతకల్లు	6,056	47,381	75,576	60,623	40,890	24,399	12,106	3,279	431	07	2,70,648
తాడిపత్రి	6,690	47,260	67,143	54,191	37,916	21,667	11,003	2,695	313	02	2,48,880
శింగనమల	5,596	44,281	73,183	51,101	36,101	22,605	11,383	2,751	371	01	2,47,373
అనంతపురం	6,140	49,832	70,862	62,220	45,378	27,308	15,004	4,015	454	01	2,81,214
కళ్యాణదుర్గం	5,652	44,645	76,157	44,743	30,291	18,626	8,567	1,871	232	01	2,30,785
రాప్తాడు	6,609	47,363	71,815	53,458	36,473	21,835	10,914	2,721	375	08	2,50,571

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

చిలమత్తూరు: మండలంలోని నల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఎస్‌ఐ గంగాధర్ తెలిపిన మేరకు... బుధవారం ఉదయం ఇంట్లో తన భార్యతో గొడవ పడిన నాగరాజు పెట్రోల్ పోసుకుని, నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు వెంటనే మంటలు ఆర్పి క్షతగాత్రుడిని హిందూపురంలోని జిల్లాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ గంగాధర్ తెలిపారు.

చెట్టును ఢీ కొన్న కారు



చెన్నేకొత్తపల్లి: చెట్టును కారు ఢీకొన్న ఘటనలో నలుగురు గాయపడ్డారు. వివరాలు... ధర్మవరంలోని గిర్రాజు కాలనీకి చెందిన షఢిక్, పూర్ణేష్, చేతన్‌కుమార్, అరవింద్... బుధవారం ఉదయం కారులో ఎస్‌ఎస్ గేట్ వైపుగా బయలుదేరారు. ప్యాదిండి సమీపంలోకి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో కారు వేగంగా వెళ్లి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. క్షతగాత్రులను స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ధర్మవరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురానికి రెఫర్ చేశారు.

మడకశిరలో దారిదోపిడీ

మడకశిర: స్థానిక ప్రభుత్వ వెటర్నరీ కళాశాల వద్ద బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళుతున్న ప్రముఖ కాంట్రాక్టర్ లక్ష్మీనరసప్పను దుండగులు అడ్డుకుని రెండు బంగారు ఉంగరాలను దోచుకున్నారు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తన స్వగ్రామం గుడ్డంపల్లి నుంచి మడకశిరకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల వద్ద మరో ద్విచక్ర వాహనంపై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకున్నారు. చేతి వేళ్లకు ఉన్న రెండు ఉంగరాలను తీసి ఇవ్వాలని, లేకుంటే హతమారుస్తామంటూ భయపెట్టి, ఉంగరాలను లాక్కొని ఉడాయించారు. వీటి విలువ దాదాపు రూ.2.10 లక్షల వరకు ఉంటుంది. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కార్మిక పక్షపాతి సీఎం వైఎస్ జగన్



పతాకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్‌పీరా (చిత్రంలో) పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

అనంతపురం కార్పొరేషన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్మిక పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్‌పీరా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గిరిజమ్మ, పైలా నరసింహయ్య మాట్లాడుతూ... కార్మికులంటే మాజీ సీఎం చంద్రబాబుకు చులకన భావమన్నారు. కేవలం ఓటు బ్యాంక్‌గానే కార్మికులను వాడుకుంటూ వచ్చారన్నారు. తమ హక్కులను అడిగిన పాపానికి అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన నీచ చరిత్ర చంద్రబాబుదన్నారు. విద్యుత్ శాఖ కార్మికులపై తుపాకీ గుళ్ల వర్షం కురిపించాడన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అన్ని వర్గాల ఆర్థిక ప్రగతికి నవరత్నాల పథకాలను సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టడమే కాక, 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చారన్నారు. ఈ క్రమంలోనే కార్మికుల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, మరి కొన్ని శాఖాల్లో కార్మికులు విజ్ఞప్తి చేయకుండానే వారి వేతనాలు పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణ, జిల్లా అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్ పీరా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కార్మికులకు జరిగిన మేలును విపులంగా వివరించారు. ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోనూ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం నియోజక వర్గాల డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, రజక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రంగన్న, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మేయర్ వసీం, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వత్థనాయక్, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కరరెడ్డి, వాసంతి సాహిత్య వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వనారస బలరాం, నాయకులు అనిల్‌కుమార్ గౌడ్, కనకరాం, గోవిందు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే రిజర్వేషన్ కోల్పోవడం గ్యారంటీ

- విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు



మాట్లాడుతున్న నగర మేయర్ వసీం, మైనార్టీ నాయకులు

అనంతపురం కార్పొరేషన్: మతతత్వ బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి ఓటు వేస్తే దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వరప్రసాదమైన 4 శాతం రిజర్వేషన్‌ను కోల్పోవాల్సి వస్తుందని ముస్లిం మైనార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనంతపురం నగర మేయర్ వసీం, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లాబేగ్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఇప్పటికే కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి పార్టీతో పొత్తు పెట్టుకున్న టీడీపీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే అవుతుందన్నారు. తద్వారా రిజర్వేషన్‌ను కోల్పోవాల్సి వస్తుందనే అంశాన్ని కాస్త ముందుచూపుతో ఆలోచించాలన్నారు. డాక్టర్ వైఎస్సార్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్‌తో ఎన్నో ముస్లిం కుటుంబాల పిల్లల ఉన్నత చదువులు అభ్యసించి, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. విభజన పేరుతో రాష్ట్రాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్‌ను సైతం తిరస్కరించాలన్నారు. ముస్లింలకు రాజకీయ, సామాజికంగా అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఆర్థిక ఎదుగుదలకు బాటలు వేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్, హసీనా బేగం, కో ఆప్షన్ సభ్యుడు షంషుద్దీన్, డైరెక్టర్ కమర్‌తాజ్, నాయకులు మన్సూర్, షేక్ ఖాజా, జావేద్, జేఎం బాషా, ఖాదర్, రియాల్, గఫార్, ఏ1 రఫీ, అలీం, షకీల్, రిజ్వాన్, చాంద్, జైన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దుర్మరణం



మృతుడు శివయ్య

గుత్తి: స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బుధవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మృతుడిని కురువ శివయ్య (27)గా పోలీసులు గుర్తించారు. బళ్లారికి చెందిన శివయ్య మతి స్థిమితం కోల్పోయి కొంత కాలం క్రితం గుత్తికి చేరుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం రోడ్డు దాటుతుండగా లారీ దూసుకెళ్లింది. ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

గోవుకు హెర్నియా ఆపరేషన్



శస్త్రచికిత్స చేస్తున్న డాక్టర్ పద్మనాభం, కిరణ్‌కుమార్‌రెడ్డి, సునీత తదితరులు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా పశువైద్యాధికారులు అరుదైన శస్త్రచికిత్సతో ఓ గోవు ప్రాణాలు కాపాడారు. వివరాలు... శింగనమల మండలం చక్రాయపేట గ్రామానికి చెందిన రైతు రామచంద్రారెడ్డి పాడి ఆవు వారం రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండడంతో సలకంచెరువు పశువైద్యశాల డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డికి చూపించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన విషయాన్ని వెంటనే శింగనమల పశువైద్యాధికారి (ఏడీ) డాక్టర్ పద్మనాభం దృష్టికి తీసుకెళ్లారు. హెర్నియా సమస్య ఉన్నందున 1962 అంబులెన్స్ ద్వారా అనంతపురం పశువైద్యశాలకు ఆవును తీసుకువచ్చి డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, 1962 డాక్టర్ సునీత సహకారంతో డాక్టర్ పద్మనాభం శస్త్రచికిత్స చేపట్టారు. ఉదరపు కండ తెగడం వల్ల చర్మం కిందకు జారిన పేగులు, మూత్రాశయం, గర్భాశయాన్ని తిరిగి యథాస్థానానికి చేర్చి కుట్లు వేశారు. అనంతరం మందులు ఇచ్చి, 1962 అంబులెన్స్‌లోనే రైతు ఇంటి వద్దకు ఆవును వదిలి వచ్చారు. ఆపరేషన్ చేసి పాడి పశువు ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి రైతు రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

'అనంత'లో హింసకు తావులేదు

- వైఎస్సార్‌సీపీ నాయకుడు నగేష్‌పై హత్యాయత్నం దుర్మార్గం
- దాడులకు భయపడే ప్రసక్తే లేదు
- ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: 'అనంతపురం నియోజకవర్గంలో హింసకు తావులేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రశాంత వాతావరణం కల్పించాం. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న దగ్గుపాటికి టీడీపీ టికెట్ కేటాయించిందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 23వ డివిజన్‌లో నేతాజీనగర్, శారదనగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధితో పాటు నూతనంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం రూరల్ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నగేష్‌ను హత్య చేయడానికి టీడీపీ నాయకులు ప్రయత్నించారన్నారు. కళ్లలో కారం చల్లి మారణాయుధాలతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు అనంతపురంలో ఎన్నడూ జరగలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణను ఓర్వలేక టీడీపీ నాయకులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అభ్యర్థి చుట్టూ కూడా నేరచరితులే ఉన్నారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టర్, డీఐజీ, ఎస్పీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో భయభ్రాంతులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదని.. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామన్నారు.

సాధ్యమైన హామీలతో మేనిఫెస్టో

2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు 600లకు పైగా హామీలను ఇచ్చి గెలిచాక.. హామీలనే మాయం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 99 శాతం హామీలను నెరవేర్చారన్నారు. ఈ ఎన్నికలకు ముందు సాధ్యమైన హామీలతో సీఎం మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. అమ్మ ఒడికి రూ.17 వేలు, రైతు భరోసాను రూ.16 వేలకు పెంచారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలను అందజేస్తామన్నారు. టీడీపీ, జనసేన మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ పథకం కర్ణాటక, తెలంగాణాలో విఫలమైందన్నారు.

అనంతకు నీరాజనం

అంతకుముందు ఉదయం 23వ డివిజన్‌లో అశేష జనవాహిని మధ్య ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోక్షిత్ స్కూల్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనంతకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కీలుగుర్రాలతో కోలాహలం ఓ వైపు.. గజమాలతో స్వాగతాలు మరోవైపు కొనసాగాయి. ఎద్దుల బండిపై ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిలబడి ఫ్యాన్ గుర్తును చూపిస్తూ ముందుకు సాగారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనంతపురం, హిందూపురం నియోజకవర్గాల డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్ రాగే పరుశురాం, పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమాదేవి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, అనిల్‌కుమార్ గౌడ్, మోక్షిత్ స్కూల్ సుబ్బారెడ్డి, పీ నిజాం, హరికృష్ణ, ఏ మధుసూదన్ రెడ్డి, ఎం మల్లికార్జున రెడ్డి, పి.రాజశేఖర్ రెడ్డి, దాదాపీర్, చిరంజీవి, చిరంజీవిపమ్మ, చంద్ర, జ్యోతి, సువర్ణ, రాధా, దాదు, డీ భాస్కర్ రెడ్డి, షంషీర్, సాయిరాం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


సీఎం జగన్ మాస్కులతో మహిళల సందడి

ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా..


ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


సిద్దరాంపురంలో ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు, నాయకులు

- మరో అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా
- చంద్రబాబువి మోసపూరిత హామీలు
- ఆ హామీలను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు: ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటా.. మరో అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వడ్డుపల్లి, తలుపూరు, పంపనూరు, పంపనూరుతండా, సిద్దరాంపురం, పి.యాలేరు గ్రామాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ప్రకాష్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లుతూ, టపాసులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడులో పరిటాల కుటుంబం రక్తం పారిస్తే.. తోపుదుర్తి కుటుంబం నీరు పారించిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మీ బిడ్డకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు.

ఫ్యాక్షన్ అడ్డుపెట్టుకుని రూ.కోట్లలో సంపాదన

పరిటాల కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు యథేచ్ఛగా దోచుకున్నారన్నారు. ఫ్యాక్షన్‌ను అడ్డుపెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రూ.వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఎల్.నారాయణ చౌదరి పేరిట నియోజకవర్గంలో 33 రోడ్ల కాంట్రాక్టు తీసుకుని ఇంత వరకు పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. ఐదేళ్ల తరువాత పరిటాల కుటుంబానికి ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు. తన తమ్ముడిని ఆత్మకూరుకు పంపి ప్రజలకు డబ్బు, మద్యం చూపిస్తూ ప్రలోభాలకు గురి చేయిస్తున్నారని మండిపడ్డారు. అనంతపురం రూరల్ దగ్గర పైప్‌లైన్ పనులు చేయకుండా రూరల్ మండలాలకు నీరు రాకుండా కాంట్రాక్టులను వారి చెప్పు చేతుల్లో పెట్టుకుని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నీరు చెట్టు ద్వారా రూ.వందల కోట్లు, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు చేశారన్నారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రధానమంత్రి మోదీ ఫోటో లేదన్నారు. మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ నాయకులు మ్యానిఫెస్టో పేపర్‌ను కూడా పట్టుకునేందుకు ఇష్టపడలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన పథకాలను కేంద్ర ప్రభుత్వమే నమ్మలేదన్నారు. ఇక ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.

సిద్దరాంపురంలో జన సునామీ

టీడీపీ కంచుకోటగా చెప్పుకునే సిద్దరాంపురం గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వందల సంఖ్యలో యువత బైక్ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యేకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. వేల సంఖ్యలో మహిళలు, అభిమానులు జై ప్రకాష్‌రెడ్డి అంటూ నినాదాలు చేస్తూ అభిమానం చాటుకున్నారు. సిద్దరాంపురం గ్రామంలో 600 ఎకరాల వరకూ గ్రామ కంఠం భూమి ఉంది.. ఆ భూమిని పెత్తందార్లకు కాకుండా పేదలకు పంచుదామన్నారు. అంతకుముందు పి.యాలేరులో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి భారీ గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పర్వతదేవరపల్లిలో ప్రచారం

కనగానపల్లి: మండలంలోని పర్వతదేవరపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలసి గ్రామంలో తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కన్వీనర్ అమరనాథరెడ్డి, ముక్తాపురం లక్ష్మీనారాయణరెడ్డి, నాగముని, అంకె లక్ష్మన్న, రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచులు సూర్యశేఖర్‌రెడ్డి, దాసరి రామకృష్ణ, వెంకటనారాయణరెడ్డి, ఓబిలేసు, డి.రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సూరి, మదన్ గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, వంశీధర్ రెడ్డి, మహానంద రెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

క్లుప్తంగా

పరామర్శ


గుజ్జల నగేష్‌ను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

అనంతపురం కార్పొరేషన్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఎస్ఐసీయూలో చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు గుజ్జల నగేష్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలా దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


పథకాలను వివరిస్తున్న తోపుదుర్తి మనోరమ రెడ్డి

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్‌నగర్, రావి నారాయణరెడ్డి కాలనీలో బుధవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి మనోరమరెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలందాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ రాధమ్మ, బెడదూరి సుధ, పద్మావతమ్మ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్, సర్పంచ్ బండా అంజియాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గౌస్, నాయకులు బాలకృష్ణ, మాధవరెడ్డి, భానుకోట శివ, రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన


ఎం.చెర్లోపల్లిలో ఇళ్లపై టీడీపీ జెండాలు కట్టిన టీడీపీ నాయకులు

రాప్తాడు: అధికారుల అలసత్వంతో మండలంలో టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. తమ ఇళ్లు, విద్యుత్ పోల్లపై టీడీపీ జెండాలను కట్టారు. బుధవారం మండలంలోని పాలబావి, ఎం.చెర్లోపల్లి, చాపట్ల, గొల్లపల్లి తదితర గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత, టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎం.చెర్లోపల్లి గ్రామంలో ఇళ్లపై కట్టిన జెండాలను తొలగించాలని అధికారులు విన్నవించినా.. టీడీపీ నాయకులు తొలగించబోమంటూ అధికారులతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.

టీడీపీ మేనిఫెస్టో చూసి మోసపోవద్దు

రాప్తాడు: అమలు కాని హామీలతో తయారైన టీడీపీ మేనిఫెస్టోను చూసి మోసపోవద్దు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళ నాయకురాలు తోపుదుర్తి నయనతా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గంగలకుంట, అయ్యవారిపల్లి, రామినేపల్లి, రాప్తాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేశారని చెప్పారు. ప్రజలకు మరింతగా పథకాలు అందించేందుకు ఈ ఎన్నికలకు ఉత్తమ మేనిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. జగనన్న సహకారంతోనే రాప్తాడు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దామన్నారు. ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీగా బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, మండల కన్వీనర్ శేఖర్, నాయకులు చిరుతల నాగేంద్ర, ఎల్ఐసీ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న తోపుదుర్తి నయనతా రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాప్తాడు: మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు పెద్దన్న టీడీపీని వీడారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళ నాయకురాలు తోపుదుర్తి నయనతా రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు.

కురుగుంటలో జోరుగా ప్రచారం

రాప్తాడురూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌ను గెలిపిస్తే పేద వర్గాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. పథకాలు అలానే కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు కేవలం అధికారం కోసం అలివిగాని హామీలు ఇస్తున్నారన్నారు. అవి అమలయ్యేవి కావన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బోయ శాంత, ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, ఉప సర్పంచ్ మాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, యూత్ విభాగం మండల కన్వీనర్ భూమిరెడ్డి కిరణ్‌రెడ్డి, నాయకులు ఆదినారాయణ, ముస్తఫా, రవి, ఈశ్వరయ్య, సంజీవరెడ్డి, రఫి, కృష్ణారెడ్డి, రసూల్, మాదన్న, చెన్నారెడ్డి, మన్సూర్, భాస్కర్, గురివిరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రామగిరి మండలంలో టీడీపీకి షాక్


రామగిరి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు


చెన్నేకొత్తపల్లి: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: రామగిరి మండలంలో టీడీపీకి షాక్ తగిలింది. మండలంలోని గరిమేకలపల్లి, మంగాపురం గ్రామాలకు చెందిన పలు టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడాయి. బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంగాపురానికి చెందిన కురుబ మురళీకృష్ణ, గరిమేకలపల్లి నుంచి బాలనాగభూషణ, కురుబ మల్లారప్ప, కురుబ ఆదిశేషు, ఉమాపతి, మాల మారుతి, అనిల్ తదితరులు ఉన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా టీడీపీలో ఉన్నప్పటికీ పరిటాల కుటుంబం తమకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, మండల అగ్రిబోర్డ్ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ సిద్దన్న, మహాత్మా, శివప్ప, కొల్లప్ప, ఎజ్జె ఆంజనేయులు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నాయకులు బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతపురంలో జరిగిన కార్యక్రమంలో బి.మద్దిలేటి, బి.సుబ్బరాయుడు, బి.శ్రీరాములు, ఎం.చిరంజీవి, బి.బొమ్మన్న, ఎం.కుమార్, ఎం.ప్రకాష్, సూరి తదితరులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పేదలందరికీ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, నాయకులు ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, నారాయణ స్వామి, ఓబుళేసు, మనేరు నరసింహులు, మాడెం ప్రకాష్‌రెడ్డి, బి.అక్కులప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉచిత ఖత్నాకు స్పందన

అనంతపురం సెంట్రల్: నగరంలో రాణినగర్‌లో బాహమి బైతుల్ మాల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఖత్నా (వడుగులు) కార్యక్రమానికి స్పందన లభించిందని సంస్థ అధ్యక్షుడు జహీర్ అహ్మద్ తెలిపారు. 65 మంది పిల్లలు ఖత్నా చేయించుకున్నారని పేర్కొన్నారు. వీరికి మందులు, సరుకులు ఉచితంగా అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అబ్దుల్ సమి, సమద్, సిద్దిక్, అబ్దుల్ మజీద్, అన్సర్, జహీర్, జిలాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ఖైదీలకు ఆర్థిక సాయం


విచారణ చేస్తున్న జేసీ కేతన్‌గార్గ్

అనంతపురం అర్బన్: పేద ఖైదీలు బెయిల్‌పై బయటకు వెళ్లేందుకు ప్రభుత్వం జీఓ 198 ప్రకారం ఆర్థిక సాయం అందిస్తుందని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. జిల్లా జైలులో ఉన్న శ్రీ సత్యసాయి జిల్లా కదిరికి చెందిన రిమాండ్ ఖైదీ పఠాన్ మహబూబ్‌బాషా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. బుధవారం జాయింట్ కలెక్టర్ తన చాంబర్‌లో సీనియర్ సివిల్ జడ్జి జి.శివ ప్రసాద్ యాదవ్‌తో కలిసి విచారణ చేపట్టారు. ఖైదీ సత్యసాయి జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో ఆ జిల్లా కలెక్టర్‌కు ఫైలును బదిలీ చేశారు. అక్కడి నుంచి అందే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ అధికారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

పాస్టర్‌కు ఆర్థికసాయం

అనంతపురం సెంట్రల్: కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పాస్టర్ అబ్రహాంకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అండగా నిలిచింది. బుధవారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.19,800 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నెహెమ్యా నాగరాజు, సెక్రటరీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ మనషే, ఎక్జిక్యూటివ్ మెంబర్స్ రూఫస్‌కుమార్, శాంతవర్ధన్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

దగ్గుపాటిపై కేసు నమోదు చేయాలి


మాట్లాడుతున్న కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్

అనంతపురం కార్పొరేషన్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రోత్సాహంతో జయరాం నాయుడు, ఆయన అనుచరులు వైఎస్సార్‌సీపీ అనంతపురం రూరల్ పంచాయతీకి చెందిన నాయకుడు గుజ్జల నగేష్‌ను అంతమొందించేందుకు ప్రయత్నించారని 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు, తదితరులతో కలసి విలేకరులతో మాట్లాడారు. పోలీసులు తక్షణం దగ్గుపాటిపై కేసు నమోదు చేయాలన్నారు. నియోజకవర్గంలో రౌడీషీటర్లను దగ్గర చేర్చుకుని ఎక్కడైతే తమ పార్టీ బలంగా ఉందో అక్కడి నేతలను తుదముట్టించాలని దగ్గుపాటి ప్రసాద్ ప్రయత్నిస్తున్నారన్నారు. రాప్తాడులో భూమిరెడ్డి ప్రసాద్ రెడ్డి హత్య కేసులో దగ్గుపాటి నిందితుడని తెలిపారు. రూరల్ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ప్రచార రథంపై కూడా దాడి చేశారన్నారు. వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు మాట్లాడుతూ.. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అదే కోవలో దగ్గుపాటి వంటి లీడర్లు వ్యవహరిస్తున్నారన్నారు. దగ్గుపాటి హంతకుడు, కబ్జాదారుడని ఆరోపించారు. కార్యక్రమంలో గుజ్జల శివయ్య, గోగుల పుల్లయ్య, తిక్కయ్య, గఫర్, అంజి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కేడర్ ఆధారంగా విధులు కేటాయించాలి

అనంతపురం అర్బన్: వర్సిటీల్లో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఎన్నికల విధుల్లో మైక్రో అబ్జర్వర్లుగా, అదనపు మైక్రో అబ్జర్వర్లుగా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లుగా నియామకం చేయాలని ఎస్కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం చేశారన్నారు. కేడర్‌ను బట్టి సార్వత్రిక ఎన్నికల విధులు కేటాయించాలని విన్నవించారు. వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం చేయబోమని కేంద్ర ఎన్నికల సంఘం గౌహతి హైకోర్టుకు నివేదించినట్లు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే కేడర్ ఆధారంగా విధులు కేటాయించాలని కోరారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ స్థానంలో మైక్రో అబ్జర్వర్లుగా ప్రతిపాదించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ డి. చంద్రమౌళి రెడ్డి, డాక్టర్ పి. దేవరాజ్, డాక్టర్ వి. మాధవి, డాక్టర్ కే. అనిత, డాక్టర్ నరేంద్ర మద్దు పాల్గొన్నారు.

ప్రకాష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి


ప్రచారం చేస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

కనగానపల్లి: నియోజకవర్గంలో గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని తగరకుంటలో వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ వెంకటరాముడు, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

చెన్నేకొత్తపల్లి: గువ్వలగొందిపల్లి, ముష్టికోవెల, సుబ్బరాయనిపల్లి, న్యామద్దెల, చిన్నప్పపేట, హరియాన్ చెరువు, చిన్నపల్లి, చెన్నేకొత్తపల్లి, యర్రంపల్లి, దామాజిపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొంటారన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

అనంతపురం అర్బన్/అనంతపురం క్రైం/చెన్నేకొత్తపల్లి/కనగానపల్లి: అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల్లో బుధవారం కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పలు కాలనీలు, ఆటో స్టాండ్లు, నగర పాలక సంస్థ, విద్యుత్ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రి, ఐఎంఎఫ్ఎల్ గోడౌన్, తదితర చోట్ల జెండాలు ఆవిష్కరించారు. అనంతపురం ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో జిల్లా లోక్ అదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు పీఎల్ఏ పీయూఎస్ చైర్మన్ శ్రీనివాస రావు, డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివప్రసాద్ యాదవ్, లీగల్ అథారిటీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

నేడు రుద్రంపేటలో ఎన్నికల ప్రచారం

అనంతపురం కార్పొరేషన్: రుద్రంపేట పంచాయతీలో గురువారం ఉదయం 6:30 గంటలకు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

టీడీపీ మేనిఫెస్టో బూటకం

● ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


గుత్తి మండలం లచ్చానుపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుత్తి రూరల్: అమలు కాని హామీలతో ప్రజలకు మరోసారి మోసం చేసేందుకే చంద్రబాబు బూటకపు మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నాడని, ఎవరూ నమ్మొద్దని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని లచ్చానుపల్లి, మామిడూరు గ్రామాల్లో ఎమ్మెల్యే వైవీఆర్ ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రజలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు అధికారం కోసం బూటకపు హామీలిస్తున్నారని, ప్రజలు గమనించాలన్నారు. టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు ఓటేస్తే ప్రతి వీధిలో బెల్టు దుకాణం, పేకాట క్లబ్బులు ఏర్పాటు చేస్తారన్నారు. ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మజ్జిగ గోపాల్, రామలింగమయ్య, మాతంగి రత్నమ్మ, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సునీలయాదవ్, నాయకులు వై.రామిరెడ్డి, లింగన్న, గద్దల ఆదినారాయణ, గద్దల సూర్యనారాయణ, కోనా అనూష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మజ్జిగ లింగన్న, సురేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాశీనాథ్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రామాంజనేయులు, ఎంపీటీసీలు లాలెప్ప, వీరన్నగౌడ్, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో ప్రచారం

గుత్తి: గుత్తి రైల్వే డీజిల్‌షెడ్‌లో గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఆయనకు కార్మికులు స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అసిస్టెంట్ కార్యదర్శి శామ్యూల్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జీఎం బాషా, మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, పట్టణ కన్వీనర్ పీరా, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, బళ్లారి రాజ్‌కుమార్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సీవీ రంగారెడ్డి, సుభాష్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, కందుల హేమలత తదితరులతో కలసి ఆయన కార్మికులను వ్యక్తిగతంగా కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం గుత్తి ఆర్‌ఎస్‌లోని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ సంఘ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, బీసీ అసోసియేషన్ కార్యాలయాలతో పాటు రైల్వే పెన్షనర్ల కార్యాలయాలకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డీజిల్‌షెడ్‌లో మేడే వేడుకలు

గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి సమక్షంలో రైల్వే కార్మికులు, అధికారులు, సిబ్బంది బుధవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. కార్మిక నాయకులు, కార్మికులకు ఎమ్మెల్యే కేక్ తినిపించారు. మే డే ప్రాధాన్యతను ఎమ్మెల్యే వివరించారు.

40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

గుంతకల్లు: మండలంలోని గుండాల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నక్కా బీమలింగప్ప, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ముని ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అంజనప్పతో పాటుగా 40 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు వేసి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. మేకల ఆంజనేయులు, శ్రీధర్, కసాపురం రామాంజనేయులు, ఆటో రామాంజనేయులు, బంకు అంజనప్ప, పావురం అంజనప్ప, సుధాకర్, అంబన్న, పులుసు మస్తాన్, సూరి, ఆంజనేయులు, డొక్కా మస్తాన్, కొలిమి హనుమన్న, కోట్ల నెట్టికల్లు, వెంకటేష్ వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని ఎంగిలిబండ గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన టీడీపీ క్రియాశీలక నాయకులు లక్ష్మన్న, రామాంజనేయులు, పెద్ద నరశింహులు, లక్ష్మీనారాయణ, చిన్న నరశింహులు, తిరుపతయ్య, మద్దయ్య, ధనుంజయకు ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధర్, రాముయాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.


గుంతకల్లు: పార్టీలో చేరిన గుండాల గ్రామస్తులతో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


గుత్తి రూరల్: టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్


గుత్తి రైల్వే డీజిల్ షెడ్‌లో కేక్ కట్ చేసి మే డే వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్


తగ్గుపర్తిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి


శీర్పిలో ప్రచారం చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

టీడీపీ కుట్రలను తిప్పికొట్టండి

● ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

బెళుగుప్ప: టీడీపీ కుట్రలను తిప్పి కొట్టి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. బుధవారం మండలంలోని తగ్గుపర్తి, శీర్పి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలో పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలన్నారు. కేవలం ఎన్నికలు వచ్చాయని ప్రజల్లోకి వచ్చి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్న టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. హంద్రీనీవాతో శ్రీశైలం నుంచి కృష్ణాజలాలను జీడిపల్లి రిజర్వాయర్ వరకు తెచ్చింది వైఎస్సార్ అని అన్నారు. అయితే అంతా తానే చేసినట్లు పయ్యావుల కేశవ్ చెరువులకు నీటిని తరలించారన్నారు. గత ఐదేళ్లుగా శీర్పి చెరువకు కృష్ణాజలాలు ఇచ్చి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వై.విశ్వేశ్వరరెడ్డికి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అఖండ మెజార్టీలతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యులు రాజారాం, శీర్పి ఎంపీటీసీ నాగరత్నమ్మ, మండల కమిటీ నాయకులు రామేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డి, తగ్గుపర్తి, శీర్పి సీనియర్ మండల నాయకులు గోపాల్, అశోక్, బాబు, తాతెప్ప, శంకర్‌రెడ్డి, రామకృష్ణ ,దాసు, పార్టీ ఎస్సీసెల్ మండల నాయకులు నరేంద్ర, సీనియర్ నాయకులు రాజగోపాల్, ఎర్రిస్వామి, ప్రతాప్‌నాయుడు, శేఖర్,ఎస్‌కే ఎర్రిస్వామి, మళ్లేసి, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

బెళుగుప్ప మండలంలోని తగ్గుపర్తిలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అనుచరులు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన గొర్తి ఎర్రిస్వామి, అంబేడ్కర్ కాలనీకి చెందిన విజయ్, హనుమంతురాయుడు, దుగ్గల ఆదినారాయణ, పాతన్న, సతీష్, ఆనంద్, మండల ఎర్రిస్వామి వైస్ ఎంపీపీ పుష్పావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ మండల నాయకులు నరేంద్ర, సీనియర్ నాయకులు రాజగోపాల్, ఎర్రిస్వామి, ప్రతాప్‌నాయుడు, శేఖర్, ఎస్‌కే ఎర్రిస్వామి, మళ్లేసి, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వెల్లువలా చేరికలు

ఉరవకొండ: నియోజకవర్గంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వజ్రకరూరు, కూడేరు మండలాలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరంతా ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వజ్రకరూరుకు చెందిన చాంద్‌బాషా, ఖాసీం, భూమన్న, భాస్కర్, రఫీ, దేవేంద్ర, జిల్ల చిన్నా, ఆవుల రామలింగ, లాలెప్ప, లాలుస్వామి, మునిస్వామి, ఈట్లురయ్య, ఓబుళేసు, గడేకంటి సురేష్, గణేష్, పెద్ద ఓబుళసులు చేరారు. వజ్రకరూరు మండలం తట్రకల్లుకు చెందిన టీడీపీ నాయకులు మల్లిశెట్టిమంజునాథ్, విరుపాక్షి, నాగరాజు, ధనంజయలు పార్టీలో చేరారు. కూడేరు మండలం ఉదిరికొండకు చెందిన హరిజన వన్నూర్‌స్వామి పార్టీలో చేరాడు. నాయకులు శింగనమల్ల ఉస్మాన్, వెంకట్‌రెడ్డి, వశికేరిరమేష్, ఎంపీపీ నరసింహులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న పాల్గొన్నారు.


ఉరవకొండ: ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు


వైఎస్సార్‌సీపీలో చేరుతున్న తట్రకల్లువాసులు


బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నాయకులకు పరామర్శ


టీడీపీ నేతల దాడిలో గాయపడిన యువకుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

గుత్తి రూరల్: మండలంలోని జక్కలచెరువు ఆర్‌ఎస్‌లో టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వారిని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన రమణ, రామాంజనేయులు, జెల్లీ చందు, సిద్ధార్థ, చంద్రయ్యకు బైక్ పార్కింగ్ విషయంపై ఇంటి పక్కన ఉన్న టీడీపీ నాయకులతో గొడవ జరిగింది. మాటామాటా పెరిగి వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ నాయకులు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. చికిత్స అనంతరం ఇళ్లలో ఉన్న వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, ఇబ్రహీం, ఇస్మాయిల్, రంగస్వామి, రంగన్న, మహిళా నాయకురాలు కందుల హేమలత పాల్గొన్నారు.

జగనన్నతోనే రామరాజ్యం


కట్టకిందపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

పామిడి: జనరంజక పాలన అందించిన జగనన్నతోనే రామరాజ్యం సాధ్యమని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని అనుంపల్లి, కట్టకిందపల్లి, నీలూరు, తంబళ్లపల్లిలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ప్రథకాలను అందించిన సీఎం జగన్ పాలన రామరాజ్యాన్ని తలపించిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కల్లిబొల్లి మాటలను నమ్మొద్దన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి తెచ్చి, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ కన్వీనర్ కే నారాయణరెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి బీ రమణారెడ్డి, సర్పంచులు నారాయణస్వామి, కదిరమ్మ, ప్రమీలమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే నియోజకవర్గ అభివృద్ధి

కూడేరు: ఉరవకొండ నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడలవాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువనాయకుడు ప్రణయ్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఉదిరిపికొండ తండా, మరుట్ల-1,2,3 కాలనీల్లో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడే కనిపించి తర్వాత ప్రజా సమస్యలను, నియోజక వర్గ అభివృద్ధిని గాలికి వదిలేసే కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగమ్మ, లావణ్య, ఎంపీటీసీ సభ్యురాళ్లు శ్రీదేవి, ఓబుళమ్మ, ఎంపీపీ నారాయణ రెడ్డి , పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి,నేతలు ఛత్రే నాయక్, హనుమంత్ నాయక్, రామ్మోహన్, నరేష్, సత్యానారాయణ, వెంకటేశులు, శ్రీనివాసులు, దేవేంద్ర, నీలకంఠరెడ్డి, రమేష్ నాయక్, పరమేశ్వర రెడ్డి, ఉజ్జనయ్య, రాజశేఖర్, మదన్‌మోహన్ రెడ్డి, గంగాధర్ , నరసింహులు, శ్రీరామిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


మరుట్ల-3వ కాలనీలో మాట్లాడుతున్న యువనేత ప్రణయ్ రెడ్డి

గ్రామాల్లో ముమ్మర ప్రచారం


పామిడి: ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ సోదరుడు రవీంద్ర


కూడేరు: ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న విశ్వ సోదరుడు శ్రీనాథ్ రెడ్డి

పామిడి: పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బుధవారం పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, మాజీ కౌన్సిలర్ రుక్మాన్, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ తమ్ముడు రవీంద్ర ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి 9,10, 11, 12, 15, 16, 17, 18 వార్డుల్లో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వారు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు బీ ఆసిఫ్, కే మహబూబ్‌బాషా, బీసీసెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డి సోదరుడు శ్రీనాథ్‌రెడ్డి ప్రచారం

కూడేరు: మండలంలోని కొర్రకోడు డ్యాంలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని సోదరుడు శ్రీనాథ్‌రెడ్డి బుధవారం ప్రచారం చేశాడు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్ రెడ్డి, , కూడేరు సింగిల్‌విండో అధ్యక్షుడు గంగాధర్, ఎంపీపీ నారాయణ రెడ్డి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు రాకెట్ల అశోక్, ఆమిదాల తేజోనాథ్, మంజునాథ్ రెడ్డి,లాలెప్ప, చౌడప్ప, వెంకటేష్, రామాంజనేయులు, ఓంకార్, రమేష్ పాల్గొన్నారు.

విశ్వేశ్వరరెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

విడపనకల్లు: మండంలోని హావళిగిలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణను గెలిపించాలని బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. విడపనకల్లులో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచు దేశాయ్ చంద్రనాథ్, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, యువనా యకుడు దేశాయ్ సిద్దార్థ, బీసీసెల్ నాయకులు కురుబ గిరిబాబు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. హావళిగి సర్పంచులు గీతమ్మ, సుశీల, రామాంజనరెడ్డి, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, ఎంపీటీసీలు కురుబ కళావతి, రాజమ్మ, ఓబేళసు, నాయకుల రఘురాం, వడ్డే మడకశిర, హంపయ్య, సునీల్‌రెడ్డి, హేమంత్, ఎస్సీసెల్ నాయకులు నాగరాజు, యువ రాజు, ఉలిగన్న, బెస్త ఎర్రిస్వామి,ఉమాశంకర్, మడకశిర, తిప్పయ్య,శాతమ్మ, మహేశ్వరి, అశోక్‌రెడ్డి, శేషిరెడ్డి, మేకల భీమన్న, సురేష్‌యాదవ్, ఎర్రెన్న, భీమసేన, భీమలింగ, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరులో జోరుగా ప్రచారం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని రాజీవ్‌కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, మెయిన్ బజారు, బస్టాండు ఏరియా తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. విశ్వేశ్వరరెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మోనాలిసా, శశాంక్‌రెడ్డి, రామానాయుడు, ఉస్మాన్, రవికాంతరెడ్డి, నల్లబోతు లరాజు, అచ్చనాల మధుసూదన్, రాకెట్లబాబు , నెట్టికల్లు, నల్లబోతులకిరణ్, వెంకటేశ్వరరెడ్డి, రఘుపతి, రామాంజనేయులు, రమేష్, బాబు, బెస్త ఆది,శివ పాల్గొన్నారు.

గడేహోతూరులో ప్రచారం

వజ్రకరూరు: మండలంలోని గడేహోతూరులో సర్పంచు సురేంద్ర, మహిళా విభాగం కార్యదర్శి పార్వతి, నాయకులు పరమేష్, రామలింగ, బసవరాజు, సంగమేష్, ఈశ్వరయ్య, గోపాల్, కొట్టం సురేంద్ర తదితరులు బుధవారం ప్రచారం చేశారు. విశ్వేశ్వరరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.


వజ్రకరూరు మండలం గడేహోతూరులో ప్రచారం

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ్ ఆచారి

గుత్తి: ఆర్టీసీ కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ్ ఆచారి సూచించారు. గుత్తి ఆర్టీసీ డిపోలో బుధవారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ నారాయణస్వామి, టీఐ రమణమ్మ, న్యాయవాది కుమార్, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వరి గడ్డి వాముకు నిప్పు

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయం సమీపంలో రైతు రాజేష్‌కు చెందిన వరి గడ్డి వాముకు బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. అప్పటికే సగం గడ్డి వాము కాలిపోయింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

వజ్రకరూరు: ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ నరేష్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం వజ్రకరూరు మండలం బోడిసానిపల్లి,బోడిసానిపల్లితండాలో ఆయన పర్యటించారు.

సంక్షేమ సారథి జగన్ విజయానికి కృషి చేద్దాం

● రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న


మాట్లాడుతున్న రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న

ఉరవకొండ: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీఎం చేసుకుందామని రజక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మీసాల రంగన్న పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రజకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రజక కార్పొరేషన్ చైర్మన్‌తో పాటు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణలు హాజరయ్యారు. రజక కార్పొరేషన్ చైర్మన్ రంగన్న మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో రజక కుటుంబాలు ఎంతో అభ్యున్నతి చెందాయన్నారు. గతంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా రజక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రజకుల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీటవేశారన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నేతలు షేక్షానుపల్లి నాగభూషణం, సురేష్, లత్తవరం సుధ, రమేష్, చిన్నా పాల్గొన్నారు.

పేదరికాన్ని నిర్మూలించేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో


ఓటు అభ్యర్థిస్తున్న నైరుతిరెడ్డి, మైమూన్

గుంతకల్లుటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన వైఎస్సార్‌సీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టో పేదరికాన్ని సంపూర్ణంగా నిర్మూలించేలా ఉందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ అన్నారు. బుధవారం 4వ వార్డు కౌన్సిలర్ జింకల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకర్‌నారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలోమున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ బి.రామాంజనేయులు, నాయకులు ఆటో రమేష్, క్రిష్ణమూర్తి, నారాయణ, సుచరిత, నవీన్, సత్యరాజు, లక్ష్మీనారాయణ, మస్తానయ్య, సంజీవుడు,శశి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా సంకల్ప యాత్ర

విడపనకల్లు: మండలంలోని జనార్దనపల్లి, మాళాపురం, విడపనకల్లు గ్రామాల్లో యువనాయకుడు ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రజాసంకల్పయాత్ర నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు దేశాయ్ చంద్రనాథ్, దేశాయ్ సిద్దార్థ, సుంకన్న, కురుబ గిరిబాబు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి విజయ సంకల్పయాత్ర ప్రారంభమవుతుందన్నారు.